

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

మంగళవారం 29- 04 - 2025

4 పేజీలు




## ప్రభుత్వ ఖజానాకు తూట్లు

## విజయవాడ వన్ టౌన్ లో దౌర్జన్యంతో దందాలు

## కెనాల్ రోడ్ లో అక్రమ పార్కింగ్





విజయవాడ ఏప్రిల్ 28(మనం ప్రతినిధి ) వారి జోలికి వెళ్తే చాలు తంతారు లేదా పరిగెత్తిస్తారు... రోడ్డుపై పార్కింగ్ చేస్తే చాలు టక్కున టోకెన్ ఇచ్చి ఫీజు వసూలు చేస్తారు... విజయవాడ వన్ టౌన్ ప్రాంతంలో కెనాల్ రోడ్డు వినాయకుడి వద్ద నుంచి ప్రకాశం బ్యారేజ్ వరకు కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఈ ప్రాంతాన్ని తమ అడ్డాగా మలుచుకున్నారు. ఈ ప్రైవేట్ వ్యక్తులు ప్రైవేట్ సైన్యంగా మారారు... కార్పొరేషన్కు ఎటువంటి చెల్లింపులు చేయరు.. మీరు మాత్రం కార్లు ఇతర వాహనాలు ఏ ది పార్కింగ్ చేసిన అక్రమంగా వసూలు చేస్తూనే ఉన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉండే పార్కింగ్లో అజమాయిషి ఇక్కడ మాత్రం ప్రైవేటు చేతుల్లోనే ఉంది.

### ఈ తమ్ముడు ఎవరు

అందరూ ఆయన్ని తమ్ముడు అని పిలుస్తారు.. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి ఈయన దూకేయడం ఈయన స్పెషాలిటీ... ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వంలో ఆ చొక్కా వేసుకుంటారు... అందుకే తమ్ముడు అని పిలుస్తూ ఉంటారు.. తమ్ముడు దందాలు అన్నీ ఇన్ని కావు.. ఈ తమ్ముడికి ఒక ప్రైవేట్ సైన్యం ఉంది. దీంతోనే ఒక గ్రూపుగా ఏర్పడి అక్రమ వసూలు చేస్తూ వస్తున్నారని విమర్శలు ఉన్నాయి.

### కార్పొరేషన్ అధికారులు కే హెచ్చరికలు

ఇక్కడికి వచ్చారంటే మీ సంగతి తేలుస్తాం.. ఇదంతా మా అడ్డ. కార్పొరేషన్ అధికారులకే బెదిరింపులు లేకపోలేదని విమర్శలు ఉన్నాయి. అందుకే కార్పోరేషన్ అధికారులు ఈ ప్రాంతానికి కన్నెత్తి చూడకుండా మౌనంగా నిద్రపోతున్నట్టుగా నటిస్తున్నారని విమర్శలు. ఇంతకీ ఈ తమ్ముడు ఎవరు ఏమిటి ఆ విషయం.. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు పలువురు సేకరిస్తున్నారు. ఈ తమ్ముడు దందాలు కొనసాగేనా లేక కార్పొరేషన్ చెక్ పెడుతుందా.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను జయప్రదం చేద్దాం


### సమీక్షా సమావేశంలో జగ్గయ్యపేట శాసనసభ్యులుశ్రీరా రాజగోపాల్ తాతయ్య





జగ్గయ్యపేట ఏప్రిల్ 28 మనం న్యూస్ వచ్చే నెల రెండవ తేదీన అమరావతిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాక సందర్భంగా జరగనున్న బహిరంగ సభను జయప్రదం చేద్దామని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ పిలుపునిచ్చారు.వచ్చే నెల 2 వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరగనున్న అమరావతి నిర్మాణ శంకుస్థాపన కు ముఖ్యఅతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచ్చేస్తున్న సందర్భంగా సోమవారం నియోజకవర్గస్థాయిలో మండలాల అధ్యక్షులు కార్యకర్తలతో ఎమ్మెల్యే రాజగోపాల్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో అమ్మని కళాశాల నందు శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గంలో జగ్గయ్యపేట వత్సవాయి పెనుగంచిప్రోలు మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మే రెండో తేదీన జరగనున్న మీటింగ్ కు తమ వంతుగా పట్టణ మరియు గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు భారీ గా తరలివచ్చి ప్రధానమంత్రి బహిరంగ సభను జయప్రదం చేసేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు దొంతు చిన్న, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు మరియు ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొట్టారు సత్యనారాయణ ప్రసాద్, తదితరముఖ్య నాయకులు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు కన్నెబోయిన రామలక్ష్మి తదితర కౌన్సిల్ సభ్యులు,పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా సహకార బ్యాంకు సంఘాల చైర్మన్ గా నెట్టెం రఘురాం నియామకం



జగ్గయ్యపేట ఏప్రిల్ 28 మనం న్యూస్ కృష్ణాజిల్లా సహకార బ్యాంకు సంఘాల చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు ,మాజీ మంత్రి నెట్టెం రఘురాం నియమితులైనారు. నెట్టెం రఘురామ్ ను కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను విడుదల చేసిన విషయం విధితమే. తెలుగుదేశం పార్టీ ప్రారంభం నుంచి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ఎల్ఎంబి బ్యాంక్ డైరెక్టర్ గా నెట్టెం రఘురాం తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1985 ,1989,19 94, లలో జగ్గయ్యపేట శాసనసభ్యునిగా ఎన్నికై మంత్రిగా సేవలను అందించారు. 1999, 2004 లలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గంలో ఓటమి చెందటంతో పార్టీ ఉన్నతే లక్ష్యంగా తన సీటును త్యాగం చేసి జగ్గయ్యపేటలో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా కృషి చేసి పార్టీ విజయం సాధించడంలో విశేషంగా కృషి చేశారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నెట్టెం రఘురాం సేవలు అందిస్తూ గత ఏడాది మే నెల లో జరిగిన ఎన్నికలలో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోనూ తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంలో నెట్టెం రఘురాం విశేష కృషి చేశారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోనూ తెలుగుదేశం పార్టీ విజయం సాధించినందుకు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ సైతం నెట్టెం రఘురామ్ ను అభినందించిన విషయం విధితమే. వారి సేవలకు గుర్తింపుగా కృష్ణా జిల్లా సహకార బ్యాంకుల చైర్మన్ గా నెట్టెం రఘురాం నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేయడం పట్ల తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు, అభిమానులు హర్షంవ్యక్తం చేస్తున్నారు.

## వైసీపీకి భవిష్యత్తులో మనుగడలేదు





### మంత్రి రామానాయుడు

పాలకొల్లు, ఏప్రిల్ 28,మనం ప్రతినిధి : రైతును, తల్లిని మోసగించిన జగన్ రాష్ట్రంలో వైసీపీకి భవిష్యత్తులో మనుగడ లేదని, ఓట్లు అడిగే అర్హత కోల్పోయారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం లంకల కోడేరు, వెంకటాపురం గ్రామాల్లో రూ 86 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. లంకలకోడేరు లో 20 లక్షలతో కోడేరు నెంబర్ వన్ బ్రాంచ్ ఛానల్ పై, గ్రావెల్ రహదారి నిర్మాణ పనులు, ఇదే కాలువపై మరో 9.99 లక్షలతో త్రవ్వకం పనులు ప్రారంభించారు. వెంకటాపురంలో రాపాక ఛానల్ పై 41.50 లక్షలతో గ్రావెల్ రహదారి నిర్మాణ పనులు, ఇదే కాలవపై 9.95 లక్షలతో త్రవ్వకం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడుకు ఘన స్వాగతం పలికారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ జగన్కు 151 సీట్లు, 50 శాతం ఓట్లు వేసిన గత ఐదేళ్లలో రైతాంగానికి ఉపయోగపడే పంట కాలువలు, డ్రైన్ లలో తట్ట మట్టి, రూపాయి పని నోచుకోలేదు అన్నారు. రాష్ట్రంలో 80 శాతం వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నప్పటికీ రైతులకు ఎటువంటి మేలు చేయలేదన్నారు. జగన్ పార్టీ పెట్టుకొని ఎవర్ని ఉద్ధరించారో అన్నారు. రైతు, తల్లి కంట కన్నీళ్లు పెట్టించకూడదని ఆ రెండిట్లోనూ జగన్ వైఫల్యం చెందాడని మంత్రి రామానాయుడు తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో పాలకొల్లు నియోజకవర్గంలో పంటకాలవలు డ్రైన్లు వెంబడి పెద్ద ఎత్తున గ్రావెల్ రహదారి నిర్మాణాలు చేపట్టామని, నేడు మళ్లీ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ చొప్పల రజిని, సర్పంచ్ పెనుమత్స వివేక్ వర్మ, కోడి విజయభాస్కర్, నెక్కంటి అదినారాయణ, పెనుమత్స సత్యనారాయణ రాజు, ఆ దూరి శ్రీనివాస్, పెనుమత్స వెంకట సూర్యనారాయణ రాజు, కుడక కోటేశ్వరరావు, నెక్కంటి దుర్గారావు వేగేశ్న వెంకట సూర్యనారాయణ రాజు,సరేళ్ళ ఓంకార్, చాగంటి అన్నవరం, ఆకుల బ్రహ్మాజీరావు, దమ్మ వెంకటేశ్వరరావు, డ్వాక్రా సిఐలు, కలిదిండి వెంకట రామకృష్ణంరాజు, గోగీ శ్రీకాంత్, పరస ఏడుకొండలు, గొట్టుముక్కల శివరామకృష్ణ ధన కోటేష్, పరసా వెంకటేశ్వర్లు, నక్క కుటుంబరావు, పరసా నాగరాజు, దాసరి ఏడుకొండలు, గోట్టు ముక్కల సూర్యనారాయణ రాజు, పెనుమత్స రామలింగరాజు, కలిదిండి భాస్కర్ రాజు, ఇంటి శ్రీరాముడు, అంగర చిన్న అందెకోటి వీరభద్రం, పనుతుల సూరిబాబు, మడ్డు సత్యనారాయణ, కె.వి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## నిడదవోలు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మే 3న జాబ్ మేళా

పాల్గొననున్న 45 కంపెనీలు

1302 మందికి ఉద్యోగాల కల్పన

రూ.12,000 నుండి రూ.40,000 వరకు జీతం పొందే సువర్ణావకాశం

నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుప



నిడదవోలు ఏప్రిల్ 28 మనం న్యూస్నిడదవోలు నియోజకవర్గ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించడం కోసం మే 3వ తేదీన ఎస్ వీడీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాబ్ మేళాలో భాగంగా 1302 మందికి ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. తద్వారా రూ.12,000 నుండి రూ.40,000 వరకు జీతం పొందవచ్చున్నారు. జాబ్ మేళాకు ఇసూజూ, ఎల్ అండ్ టీ కన్ స్ట్రక్షన్, జీఎంఆర్ కార్గో, పానాసోనిక్,హెచ్ డీబీ ఫినాన్షియల్ సర్వీసెస్, అపోలో ఫార్మసీ, ఐసోన్ ఎక్స్ పీరియన్సెస్, స్మార్ట్ బ్రెయిన్స్, సాండ్ స్పేస్ టెక్నాలజీస్, డీలేట్ కర్ కార్పొరేట్, సదర్ ల్యాండ్, సినర్జిన్, ఈఎస్ఏఎఫ్, స్పందన, ముత్తూట్ ఫైనాన్స్, పైసా బజార్, రీసొల్యూట్, ఇండస్, ఎంసీవీ, ఇండో ఎంఐఎం, పిల్కింగ్టన్,ఇన్ ఫిలూమ్, హెచ్ డీఎఫ్ సీ, బీఎస్ సీపీఎల్, జీఎల్ఆర్, డెక్కన్ ఫైన్ కెమికల్స్ తదితర 45 కంపెనీల ప్రతినిధులు రానున్నారని తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీ పాసై మంచి అవకాశం కోసం ఎదురుచూస్తున్న యువత ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని 35 ఏళ్లలోపు ఆసక్తిగల నిరుద్యోగ యువతీయువకులు తమ బయోడెటా, విద్యార్హత, సర్టిఫికెట్లతో మే3వ తేదీన ఉదయం 9 గంటల నుండి నిర్వహించే జాబ్ మేళాకు హాజరుకావాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.

# శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ



గాంధీనగర్ ఏప్రిల్ 28 మనం న్యూస్):శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో సోమవారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత ఐదు సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాత వాకా అఖిల సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, పబతి కృష్ణ, దత్తి జ్యోతి, గద్దల ధనలక్ష్మి, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# క్లైమేట్‌సేఫ్ ను ఆవిష్కరించిన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్




గాంధీనగర్ ఏప్రిల్ 28 మనం న్యూస్:- భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ దాని వినూత్నమైన పారామెట్రిక్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్ 'క్లైమేట్‌సేఫ్' ప్రారంభించింది. ఈ సందర్భంగాబజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఎండి డాక్టర్ తపన్ సింఘేల్ మాట్లాడుతూ వాతావరణ సంబంధిత ప్రమాదాలు పెరుగుతున్న తరుణంలో, వాతావరణ మార్పుల వల్ల గణనీయమైన ప్రభావానికి లోనైన వారికి ఆర్థిక రక్షణను అందించడానికి ఈ ప్రోడక్ట్ రూపొందించబడిందన్నారు. పరిశ్రమలోనే మొట్టమొదటి క్లైమేట్ రిస్క్ పాలసీ అయిన ఈ ఇన్సూరెన్స్ ప్రత్యేకంగా రిటైల్ కస్టమర్లు, ఆఫీస్‌కు వెళ్లే వారు, ఆటో/టాక్సీ డ్రైవర్లు, రిటైల్ షాప్ యజమానులు, డెలివరీ ఏజెంట్లు, హోమ్ సర్వీస్ ప్రొఫెషనల్స్, గిగ్ కార్మికులు, ఇంట్లో నివాసించేవారు మరియు తీవ్రమైన వేడి, చల్లని గాలులు మరియు అత్యధిక వర్షపాతంతో సహా వాతావరణ సంబంధిత ప్రమాదాల కారణంగా వాతావరణ సంబంధిత ఆదాయ నష్టం లేదా పెరిగిన ఖర్చులను ఎదుర్కొనే వారి అవసరాలను తీర్చడానికి రూపొందించబడిందన్నారు.

**బజాజ్ అలియంజ్**

క్లైమేట్‌సేఫ్ ఇన్సూరెన్స్ అనేది అధిక విద్యుత్ వినియోగం వల్ల పెరిగిన ఖర్చులు, ఊహించని ప్రయాణ ఖర్చులు, ప్రతికూల వాతావరణం సమయంలో తక్కువ కస్టమర్ల వల్ల తక్కువ అమ్మకాలు, వరదల వల్ల సరఫరా గొలుసు ఆలస్యాలు, సుదీర్ఘమైన వర్షపాతం వల్ల ఏర్పడిన లీకేజీలు, అత్యధిక వర్షం కారణంగా జరిగే ప్రమాదాలు, ప్రతికూల వాతావరణం కారణంగా రోజువారీ వేతన కార్మికులు ఆదాయం కోల్పోవడం, వరదలు మరియు వేడి గాలుల వల్ల గృహోపకరణ వస్తువులకు నష్టం మరియు ప్రతికూల వాతావరణం కారణంగా కార్యక్రమాల రద్దు మొదలైన ఖర్చులను కవర్ చేస్తుందని చెప్పారు.

# గంజాయి స్మగ్లర్ భార్య నిడుగుంట అరుణ నేరస్తులపై చర్యలు తీసుకోవాలి

**హైకోర్టు అడ్వకేట్ పెట్టేటి రాజారావు**



గాంధీనగర్ ఏప్రిల్ 28 మనం న్యూస్ : యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లా, కోవూరు మండలం, పడుగుపాడు గ్రామం, సాయి ఎన్ క్లేవ్ అపార్ట్మెంట్ లో నిడగుంట అరుణ తన అనుచరులైన ఐ.మునింద్ర, రేఖ, నిడుగుంట నరసింహులు, నిడుగుంట అరుణ అమ్మ, సత్యవేటి శివకోటయ్య, సత్యవేటి మునిస్వామి చింతపు రెడ్డి చంద్ర చౌటూరు వెంకటరమణయ్య గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నారని, వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హైకోర్టు అడ్వకేట్ పెట్టేటి రాజారావు కోరారు. సోమవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిడగుంట అరుణ తన అనుచరులచేత కోవూరు మండలం లోని లేగుంటపాడు, ఇనమడుగు, చేర్లపాలెం ఇతర కాలనీ లలో, బోడిగుడ తోట చుట్టూ ఉన్న ప్రాంతాలలో విచ్చలవిడిగా చట్టవిరుద్ధంగా గంజాయి విక్రయిస్తున్నారన్నారు. ఆ రౌడీషీటర్లు, గుండాల అండతో గంజాయి వ్యాపారం కొనసాగిస్తున్న నిడుగుంట అరుణ ఈమె అనుచరులపై యస్.పి.యస్. అర్ నెల్లూరు జిల్లా యస్.పి దొర కఠిన చర్యలు తీసుకొని చట్టపరంగా ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నామని హైకోర్టు అడ్వకేట్ పెట్టేటి రాజారావు అన్నారు. నిడుగుంట అరుణ చేస్తున్న ఈ గంజాయి స్మగ్లింగ్ వ్యాపారానికి సాయి ఎన్ క్లేవ్ అపార్ట్మెంట్ లోనికి ప్రతిరోజు రాత్రిం పగళ్ళు నెంబర్ ప్లేట్ లేని కార్లు, నెంబర్ ప్లేట్ లేని రకరకాల గుర్తు తెలియని వాహనాలు, గుర్తు తెలియని వ్యక్తులు, రౌడీలు, గుండాలు, రౌడీ షీటర్లు వీరిని నిడుగుంట అరుణ పోషిస్తు వారి చేత దొంగతనాలు, దారి దోపిడిలు, దొమ్మీలు, ఈ మధ్య జరిగిన హత్యలు వీరిచేత చేయిస్తు అక్రమంగా డబ్బును సంపాదిస్తూ అక్రమాలకు పాల్పడుందన్నారు. ఈమె చేస్తున్న నేరాలు- గోరాలు సాయి ఎన్ క్లేవ్ అపార్ట్మెంట్ సీ.సీ కెమెరాలు పరిశీలిస్తే, ఈమె ఫోన్ రికార్డును పరిశీలిస్తే ఈ నేరస్తురాలు చేస్తున్న నేరాలు గోరాలు వెలుగులోనికి వస్తాయని, ఆమె రౌడీలు, గుండాలు చేత పోలీసు మారు వేషాలు వేయించి దొమ్మీలు చేయిస్తుందని, ఈమెను చట్టపరంగా జైలు లో ఉంచి ప్రజలకు న్యాయం చేయాలని చట్టపరంగా న్యాయం చేయాలని పెట్టేటి రాజారావు కోరుతున్నామన్నారు. ఈసమావేశంలో శ్రీనివాస్, మోహన్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పర్యటనకు అభిమానులు భారీగా తరలి రావాలి

**కామినేని**



కైకలూరు, ఏప్రిల్ 28 మనం ప్రతినిధి , కైకలూరు స్థానిక ట్రావెల్స్ బంగ్లా నందు నియోజకవర్గ నాలుగు మండలాల ఎన్డీఏ కూటమి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన గవర్నమెంట్ అస్సూరెన్సు కమిటీ చైర్మన్,శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు వచ్చే నెల మే నెల 2వ తారీఖున రాజధాని అమరావతి నిర్మాణ పనులు పునః ప్రారంభానికి విచ్చేయుచున్న మన దేశ . ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు. మండలాల్లోని ఎన్ డి ఏ కూటమి నాయకులు సంయమనం చేసుకుంటూ బాధ్యతవహించాలని దిశ నిర్దేశం చేశారు. తరలివచ్చే కార్యకర్తలకు ఆహారం మరియు మౌలిక వసతులు కల్పించాలని ప్రస్తుతం వేసవి కాలం కాబట్టి పెద్ద వయసు వారు వడ గాల్పులకు తట్టుకోలేరు. వారిని మినహాయించి యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కన్వినర్ వీరమల్లు నరసింహరావు, నియోజకవర్గ పరిశీలకులు మెంటే పార్థసారధి, మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కొట్లాట కేసులో పది మంది అరెస్ట్

**ఎస్ ఐ అవినాష్**

కాట్రేనికోన ఏప్రిల్ 28 మనం న్యూస్ . కాట్రేనికోన మండలం పల్లం గ్రామం లో కుళాయి విషయం లో రెండు కుటుంబాలు మధ్య గొడవ జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘర్షణ లో ఇరుకుటుంబాలు మధ్య జరిగిన కొట్లాట లో పలువురు గాయపడ్డారు. ఘటన లో దాడి కి పాల్పడ్డ పది మందిని అరెస్ట్ చేసి కోర్టు కు తరలించగా మైనర్ బాలుడు మినహా మిగిలిన వారికీ రిమాండ్ విదించినట్లు ఎస్ ఐ అవినాష్ తెలిపారు. మైనర్ బాలుడు ను జూవైనల్ హోమ్ కు తరలించారు. చిన్న చిన్న వివాదాలు కు గొడవలు పడి కేసుల్లో ఇరుక్కోవద్దని అయన హితవు పలికారు

# కార్మిక వర్గ పోరాట దీక్ష దినం మేడేను జయప్రదం చేయండి

- **మే 20 దేశవ్యాప్త సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు.**
- **ముగిసిన సిఐటియు డివిజన్ స్థాయి శిక్షణా తరగతులు.**




కుక్కునూరు, ఏప్రిల్ 28( మనం న్యూస్) : మేడే ప్రదర్శన సభల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.రవి పిలుపునిచ్చారు. దాచారంలో బాడీస సుజాత అధ్యక్షతన సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి శిక్షణ తరగతులు సోమవారం నాడు రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ, 12 గంటలు పని గంటలకు వ్యతిరేకంగా పోరాడి 8 గంటలు పని విధానం సాధించుకున్న సందర్భంగా మే 1వ తేదీన కార్మికులు మేడేను ఘనంగా జరుపుతారు అని, మేడే రోజు కుక్కునూరు మండల కేంద్రంలో బారి ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది అని, ఈ సభలో,ప్రదర్శనలో కార్మికులంతా ఐక్యంగా పాల్గొనాలి అని అన్నారు. మే 20 తేదీన దేశవ్యాప్తంగా కార్మిక వ్యతిరేక చట్టాలకు నిరసనగా జరిగే పోరాటంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ కూలీలు,ఉపాధిహామీ కూలీలు పాల్గొనాలి అని, 29 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులకు ఉరితాళ్లుగా కేంద్ర ప్రభుత్వం మార్చుతుంది అని, విమర్శించారు. మే 20 తేదీన కార్మికుల శక్తి ఏంటో ప్రభుత్వాని చూపించాలి అని, ప్రతి ఒక్కరు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ క్లాసుల్లో సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, జిల్లా కార్యదర్శి మోడియం నాగమణి,సీపీఎం మండల కార్యదర్శి భుయ్యాన శ్రీను, సిఐటియు నాయకులు తిరోజుల సురేష్,మెడవరపు రమాదేవి, వర్స మంగ,కణితి మంగ, అన్నపూర్ణ, అలివేలు, కృష్ణవేణి, షేక్ వలిపాషా,గొంది దుర్గమ్మ,సున్నం పార్వతి తదితరులు పాల్గొన్నారు

# అమరావతి పనుల పునరుద్ధరణ సభను విజయవంతం చేయండి



ఎమ్మెల్యే సత్యానందరావు





కొత్తపేట ఏప్రిల్ 28 మనం న్యూస్. ఈనెల రెండవ తేదీన రాజధానిలో జరగనున్న అమరావతి పనుల పునరుద్ధరణ ప్రారంభ కార్యక్రమం, ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నిమిత్తం దెందులూరు నియోజకవర్గ అబ్జర్వర్ గా నియమితులైన ఎమ్మెల్యే సత్యానందరావు స్థానిక ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకరరావు తో కలసి ఆయన కార్యాలయంలో కూటమి నాయకులతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఆంధ్రుల రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు. ఇందుకోసం తెలుగుదేశం, జనసేన, భాజపా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు సూచించారు.

# వచ్చే వర్షాకాలం లోగా దమయపర్తి డ్రైన్ పనులు పూర్తి చేస్తాం











- **పనులను పరిశీలించిన మంత్రి రామానాయుడు**

, పాలకొల్లు, ఏప్రిల్ 28,మనం ప్రతినిధి వచ్చే వర్షాకాలానికి ముందుగానే దమయపర్తి డ్రైన్ పనులు పూర్తిచేయాలనే లక్ష్యం పెట్టుకున్నామని.. ఆ దిశగా పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు పట్టణంలో కొత్త మంచినీటి చెరువు ప్రాంతంలో రూ 14 కోట్లతో జరుగుతున్న దమయపర్తి మురుగు డ్రైన్ పనులను ఆయన పరిశీలించారు. సంబంధిత డ్రైనేజీ శాఖ అధికారుల నుంచి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా వర్షాకాలంలో 15 వార్డులకు ఎదురవుతున్న ముంపు సమస్యకు త్వరలో మోక్షం కలగబోతుందన్నారు. దమయపర్తి డ్రైన్ పనులు పూర్తయితే ఇక ముంపు సమస్య శాశ్వతంగా ఉండదన్నారు. ఈ పనులు చేపట్టేందుకు ఊబి ప్రదేశంలో చాలా కష్టమని ఏజెన్సీలు ముందుకు రాకపోవడంతో బ్రతిమలాడి పనులు ముందుకెళ్లేలా అది కూడా ఇరిగేషన్ పెద్ద వర్క్ లు చేసే ఏజెన్సీలకు అప్పగించామని మంత్రి రామానాయుడు తెలిపారు. పనులు వేగవంతంగా జరగడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ డ్రైన్ వెంబడి నివాస గృహాలు ఉన్నందువలన రాకపోకలకు రహదారి నిర్మాణమును చేపడుతున్నట్లు మంత్రి రామానాయుడు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడి విజయభాస్కర్, ధనాన్ని శ్రీరామమూర్తి, బోనం చినబాబు, కామిశెట్టి జయరాం, దేవ గానుగుల వరలక్ష్మి, జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్, బిరుదుకోట శేఖర్, పొట్నూరి శ్రీనివాస్, బేరం శ్రీరామచంద్రమూర్తి, జిత్తుగా వెంకటేశ్వరరావు, బత్తుల కృష్ణ, షేక్ షీలార్, గంధం సుబ్బారావు, పొట్నూరి రమేష్, బిట్ట లక్ష్మీనారాయణ, విన్నకోట గోపి తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజారు అభివృద్ధి కోసం రూ.46 లక్షల నిధులతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు

**సీఈఓ మాధవిలత**



గాంధీనగర్ ఏప్రిల్ 28 మనం న్యూస్ : రైతు బజారు అభివృద్ధి కోసం రూ.46 లక్షల నిధుల అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు సీఈఓ కె.మాధావిలత అన్నారు. సోమవారం రైతు బజార్లో సీఈఓ కె.మాధావిలత కేదారేశ్వరపేట రైతు బజార్లో తనిఖీలు నిర్వహించారు. రైతు బాజర్ లోని రైతుల నుంచి ఎదురవుతున్న సమస్యలు, వారికి కావాల్సిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తాము ఫుట్ పాత్ పైన వ్యాపారాలు చేయడం ఇబ్బందిగా ఉందని, వెనుక వైపు ఖాళీగా ఉన్న స్టాల్సు అభివృద్ధి పర్చి అందుబాటులోకి తీసుకురావాలని ఆమె దృష్టికి తీసుకువెళ్ళారు. వేసవి కాలంలో రైతు బజారుకు వచ్చే వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎస్టేట్ ఆఫీసర్ కరుణాకర్కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ట్రేడ్ అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ అధికారిని కె. మంగమ్మ, ఇంజినీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతులు మీదుగా పవర్ టిల్లర్స్ పంపిణి



కాట్రేనికోన ఏప్రిల్ 28 మనం న్యూస్ ముమ్మిడివరం నియోజకవర్గం రైతులకు రూ. 100000/(లక్ష) సబ్సిడీ పై పవర్ టిల్లర్లు. ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు చేతులు మీదుగా సోమవారం అందించడం జరిగింది. మొదటి విడతలో కాట్రేనికోన మండలం లో 3, ఐ. పోలవరం లో 4, ముమ్మిడివరం లొ 4 పవర్ టిల్లర్లు రైతులకు అందించారు. మలి విడతలో ముమ్మిడివరం నియోజకవర్గానికి 25 పవర్ టిల్లర్స్ ఇస్తామని శాసన సభ్యులు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి 3 మండలాల మండల వ్యవసాయాధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు , కాట్రేనికోన మండలం నీటి సరఫరా సంఘం చైర్మన్ కందికుప్ప ఆకాశం శ్రీను , మాజీ జడ్పీటీసీ నాగిడీ నాగేశ్వరరావు , రైతులు, తదితరులు పాల్గొన్నారు. మొత్తం యూనిట్ విలువ రెండు లక్షల ఇరవై తొమ్మిది వేల ఐదు వందలు కాగా ప్రభుత్వం లక్ష రూపాయలు సబ్సిడీ ఇస్తుందని మిగిలిన సొమ్ము లబ్ధిదారుడు చెల్లించలసి ఉంటుందని కాట్రేనికోన మండలం వ్యవసాయ అధికారి కే ప్రవీణ్ తెలిపారు. కాట్రేనికోన మండలం లో యనమదల సత్య బాలాజీ,కనికల చంద్ర రావు, ఇసుక పట్ల ధన లక్ష్మి అనే ముగ్గురు లబ్ధిదారులు కు పవర్ టిల్లర్స్ అందించారు. చెయ్యేరు, కందికుప్ప, పల్లంకుర్రు పంచాయతీ లకు చెందిన వారికీ లబ్ది చేకూరింది

మనం

మంగళవారం 29 - 04 - 2025

# ఉగ్రదాడిని ప్రతిఒక్కరూ ముక్త కంఠంతో ఖండించాలి










- పర్యాటకులపై దాడిచేసి ప్రాణాలు తీయడం అమానుషం
- ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపేందుకే కొవ్వొత్తుల ర్యాలీ
- ఎన్ జి జి ఒ నేతలు డిఎస్ఎన్ .రెడ్డి పి. రమేష్

విజయవాడ ఏప్రిల్ 28 మనం ప్రతినిధిజమ్మూకాశ్మీర్ పహల్గాం ఉగ్రవాద దాడిని ప్రతిఒక్కరూ ముక్త కంఠంతో ఖండించాలని, అమాయకులైన పర్యాటకులపై దాడిచేసి ప్రాణాలు తీయడం అమానుషమని ఎపి ఎన్ జి ఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి. సత్యనారాయణ రెడ్డి కార్యదర్శి పి. రమేష్ లు అన్నారు.ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల్లో రాష్ట్రానికి చెందిన నెల్లూరు జిల్లా కావలి వాసి కీ.శే. మధుసూదనరావుగారి కుటుంబ సభ్యులు మరియు దాడిలో అసువులు బాసిన ఇతర భారతీయుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసేందుకు, ముష్కరుల దాడిని ఖండిస్తూ ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం విజయవాడ లెనిన్ సెంటర్ వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల హృదయాలను ఉగ్రదాడి తీవ్రంగా కలచివేసిందని.. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారతీయ ప్రజల ఐక్యతను దెబ్బతీసేందుకు చేసిన ఇలాంటి దాడులను ప్రతిఒక్కరూ ఖండించాల్సిన అవసరముందన్నారు. ఉగ్ర దాడిలో అసువులు బాసిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. దుశ్చర్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. బాధిత కుటుంబ సభ్యులు అనుభవిస్తున్న మానసిక క్షోభ మాటల్లో చెప్పలేనిదని, ఈ కష్టకాలంలో వారికి ప్రతిఒక్కరూ తోడుగా నిలిచి మనోధైర్యాన్ని ఇవ్వాల్సిన అవసరముందని పేర్కొన్నారు.ఏపీ ఎన్‌జీవో జిల్లా కార్యదర్శి పి. రమేష్ మాట్లాడుతూ కాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి సంఘటన అమానవీయ చర్యని, ముష్కరులు దాడికి తెగబడిన తీరును రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉగ్రవాదులను, వారిని ప్రోత్సహిస్తున్నవారిపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలకు పాల్పడకుండా కఠినంగా వ్యవహిరంచాలన్నారు. దేశ రక్షణ, భద్రత కోసం రేయింబవళ్లు సరిహద్దుల్లో పహారా కాస్తూ ముష్కరులకు సవాళ్లు విసిరిన వీర జవాన్ల తీరును అభినందించాల్సిన అవసరముందన్నారు. నగర శాఖ అధ్యక్షుడు సివిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణానికి నెలవైన కాశ్మీర్ లోయలో పర్యాటకులపై దాడికి తెగబడి అమాయకుల ప్రాణాలను బలిగొన్న ముష్కరుల రాక్షసత్వం ప్రతిఒక్క భారతీయున్ని కలచివేస్తోందని, ముష్కరులు దాడిలో అసువులు బాసిన వారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎన్‌జీవో జేఏసీ నాయకులు

# ప్రధాని మోదీ అమరావతి పర్యటన విజయవంతం చేద్దాం

## మాజీ మంత్రి జవహర్,ఎమ్మెల్యే వెనిగండ్ల

## మోడీ సభ విజయవంతనికై...గుడివాడలో కూటమినేతల సమావేశం

## గుడివాడ ఖ్యాతిని నిలబెట్టేలా ఎమ్మెల్యే రాము నాయకత్వంలో సభలో పాల్గొంటాం:కూటమి నాయకులు

గుడివాడ ఏప్రిల్ 28 మనం ప్రతినిధి: ఏపీ రాజధాని అమరావతి తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని... అలాంటి అమరావతి పనులు ప్రారంభించేందుకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పర్యాటన విజయవంతంలో భాగస్వామ్యం అవుతామని మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభంలో భాగంగా మే నెల రెండో తేదీన జరిగే ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన విజయవంతానికై గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో.... ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కూటమి పార్టీల ముఖ్య నేతల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో



మాజీ మంత్రి కొత్తపల్లి శామ్యూల్ జవహర్ పాల్గొని కూటమి నేతలకు సభ నిర్వహణ ఏర్పాట్లు వివరించారు.ఈ సందర్భంగా మాజీమంత్రి జవహర్ మాట్లాడుతూ....అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి గుడివాడ నియోజకవర్గం నుండి కూటమి శ్రేణులు, ప్రజలుపెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.అమరావతి నిర్మాణ ఆవశ్యకతను మనందరం గుర్తించాలన్నారు.ఐదు లక్షల మందితో సభ నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.పెద్ద ఎత్తున సభ జరిగేలా సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిలో మనందరం భాగస్వామ్యం అవుదామని కూటమి నేతలకు మాజీ మంత్రి జవహర్ పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ నియోజకవర్గంలోని కూటమి నేతలందరినీ సమన్వయం చేసుకుంటూ... ప్రధాని మోడీ సభలో 15వేల మందికి పైగా గుడివాడ నుండి పాల్గొనేలా కృషి చేస్తామన్నారు. అమరావతి రాజధాని తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ప్రధాని మోడీ సభలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నాయకత్వంలో గుడివాడ ఖ్యాతిని నిలబెట్టేలా సభ విజయవంతంలో గుడివాడ నియోజకవర్గం నుండి భాగస్వామ్యం అవుతామని కూటమి పార్టీల నాయకులు పేర్కొన్నారు.ఈ సమావేశంలో గుడివాడ టిడిపి పరిశీలకురాలు నూకాలమ్మ యాదవ్, జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సాయన పుష్పావతి, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాలా రాంబాబు, జిల్లా బిజెపి నాయకులు అంగడాల సతీష్, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్,టిడిపి నాయకులు అడుసుమిల్లి చిట్టిబాబు, కొడాలి రామరాజు, చాట్రగడ్డ రవి, కంచర్ల సుధాకర్, లింగం ప్రసాద్, నియోజకవర్గ పరిధిలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఖజానా శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం









## ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ అండ్ అకౌంట్స్ సర్వీసెస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

## విశిష్ట అతిథిగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామమోహన్

విజయవాడ ఏప్రిల్ 28 మనం బ్యూరో రాష్ట్ర ఆర్థిక శాఖకు వెన్నెముకగా ఉన్న ఖజానా శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసమే నూతన కార్యవర్గం కృషి చేస్తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి రవికుమార్ అన్నారు. నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య సోమవారం జరిగిన తొలి కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖజానా శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న 30 ప్రధాన సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కొరకు ప్రభుత్వం దృష్టికి,ఖనా శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కోసం నిరంతర సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. తాము ప్రభుత్వానికి నివేదించిన సమస్యలను ఉద్యోగుల శ్రేయస్సు దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు. ముఖ్యంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలలోప్రధానమైన ఎకౌంట్స్ ఆఫీసర్, అసిస్టెంట్ డైరక్టర్, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, డిప్యుటీ డైరక్టర్ పోస్టులకు కు తక్షణం డిపిసి నిర్వహించి జూన్ 30వ తేదీలోగా పు అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని ఖజానా శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులకు వివరించామన్నారు.డిసిప్లినరీ కేసుల తక్షణ పరిష్కారానికి ష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడంతోపాటు,ఖజానా శాఖ కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణం కోసం అవసరమైన నిధులు విడుదల చేయాలని, ఫీడర్ కేటగిరి నుండి జూనియర్ అకౌంటెంట్లకు పదోన్నతులు కల్పించేందుకు అవరోధంగా ఉన్న జీవో -22 కు సవరణ కల్పించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి వివరణాత్మకంగా తెలియజేశామని వివరించారు. రాష్ట్ర కార్యవర్గంలో అన్ని జిల్లాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించామని పేర్కొన్నారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న విజయవాడ తూర్పు నియోజకవర్గ గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దు ఎందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలకు ఉద్యోగులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సంఘం సహాధ్యక్షులుగా కే. శ్రీనివాసరావుతో సహా ఏడుగురు ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిగా కే. రాజ్ కుమార్, కార్యనిర్వాక కార్యదర్శిగా బి. శ్రీనివాసరావు, కార్యదర్శిగా జి. శ్రీనివాస్ సహా ఇద్దరు మహిళలతో కలిపి ఏడుగురు సహాయ కార్యదర్శులు, కోశాధికారిగా ఎల్. వి. యుగంధర్ లకు నూతన కార్యవర్గంలో చోటు కల్పించారు. సోమవారం ఉదయం నూతన కార్యవర్గం ఎన్నికలకు ఎన్నికల అధికారిగా డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి పి. కిరణ్ కుమార్, సహాయ ఎన్నికల అధికారిగా గుంటూరు కలెక్టర్ కార్యాలయం తహసీల్దార్ రవికుమార్, ఎన్నికల పరిశీలకులుగా ఒంగోలు రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ పి. హనుమంతరావు వ్యవహరించారు. సమావేశ నిర్వహణకు సహాయ సహకారాలు అందించిన ఎన్టీఆర్ జిల్లా నాయకులకు రాష్ట్ర కార్యవర్గం ధన్యవాదాలు తెలిపారు. మహి వండర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్లాదంగా సాగాయి.

# సంగీత సుభాష్ ను సత్కరించిన ఎండిఓ రాజు





ఆలమూరు ఏప్రిల్ 28 మనం న్యూస్. పినపళ్ళ గ్రామం రాష్ట్రస్థాయి ఉత్తమ పంచాయతీ అవార్డు అందుకున్న అవార్డుగ్రహీత సర్పంచ్ సుభాష్. సెక్రటరీ వీర్రాజు లను ఎండిఓ రాజు సన్మానించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పినపళ్ళ గ్రామం రాష్ట్ర ఉత్తమ పంచాయితీ అవార్డును సర్పంచ్ సంగీత సుభాష్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలమూరు మండలం ఎండిఓ మండల సెక్రటరీలు పలువురు అధికారుల సమక్షంలో మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ సుభాష్ ను సెక్రటరీ వీర్రాజుని దుస్సాలుగా కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎండిఓ రాజు మాట్లాడుతూ మండలంలో 18 గ్రామాల సర్పంచ్ లు, సెక్రటరీలు చొరవ తీసుకొని గ్రామాలు ఈ విధమైనటువంటి అభివృద్ధి క్రమంలో తీసుకువెళ్లాలని అందుకు అధికారుల మేము సహకరిస్తామని పలు సూచనలు రాజు ఇచ్చారు. పినపళ్ళ గ్రామ సర్పంచ్ సుభాష్ ఆధ్వర్యంలో మరింత అవార్డులు తీసుకోవాలని, అభివృద్ధి చెందాలని అధికారుల సమక్షంలో అభినందనలు తెలియజేశారు. సెక్రటరీ వేణితో గ్రామ సర్పంచ్ లు సెక్రటరీ లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్న హుండీ లెక్కింపు

**వెంకన్న ఆదాయం 32 రోజులకు కోటి నలభై ఏడు లక్షలు.**

**కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న హుండీ ఆదాయం. 1,47,12,969/- రూ.**







ఆత్రేయపురం ఏప్రిల్ 28 మనం న్యూస్. కోనసీమ తిరుమల, ఏడు వారాల వెంకన్న గా ప్రసిద్ధి చెందుతున్న వాడపల్లి వెంకన్న స్వామి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం సోమవారం స్థానిక గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, పత్రికా ప్రతినిధుల సమక్షంలో, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్, ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) ఆధ్వర్యంలో నిర్వహించారు. 32 రోజులకు గాను కోటి నలభై ఏడు లక్షల, పన్నెండు వేల తొమ్మిది వందల అరవై తొమ్మిది రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ డి సి వెల్లడించారు. ఆలయ ప్రధాన హుండీ ద్వారా 1,19,16,439/- రూ, అన్నప్రసాదం హుండీ ద్వారా 24,51,230/- రూ, బంగారు ఆభరణాలు 13 గ్రాములు, వెండి 1కేజీ 380 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ముదునూరి వెంకట రాజు (గబ్బర్ సింగ్), గ్రామ ఉప సర్పంచ్ పి. బాబురావు, అర్చక స్వాములు, శ్రీవారి సేవకులు, పోలీస్ సిబ్బంది, పత్రికా ప్రతినిధులు, కెనరా బ్యాంకు సిబ్బంది, రావులపాలెం, లొల్ల గోపాలపురం దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి తొట్ల నిర్మాణం - మూగజీవాల పాలిట వరం

## కూటమి ప్రభుత్వం నిర్మించిన నీటి తొట్లు సత్ఫలితాలు.

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో శరవేగంగా నీటితోట్ల నిర్మాణం.



జీలుగుమిల్లి,ఏప్రిల్ 28(మనం న్యూస్):పశువుల దాహార్తిని తీర్చేందుకు కూటమి ప్రభుత్వం నీటితోట్ల నిర్మాణం చేపట్టింది. పోలవరం నియోజకవర్గంలో శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో నీటితోట్ల నిర్మాణం శరవేగంగా జరగడంతో వేసవి తాపాల నుంచి రక్షించుకుంటూ పశువులు దాహార్తిని తీర్చుకుంటూ సేద తీరుతున్నాయి. కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నీటితోట్ల నిర్మాణాలు చేపట్టి పశువులకు ఎంతో మేలు చేశారని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే పోలవరం నియోజకవర్గంలో చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో నీటితోట్ల నిర్మాణాలు శరవేగంగా జరిగాయి.జీలుగుమిల్లి పశువుల ఆసుపత్రి వద్ద నిర్మించిన నీటి తొట్టిలో కోతులు స్నానమాడుతూ సేద తీరడం ఎంతో ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.కుండీ నిండా నీరు నింపడంతో వాటికి ఆనందానికి హద్దులు లేకుండా పోయింది.గ్రామంలో ఉన్న కోతులన్నీ దాహార్తిని తీర్చుకుంటూ వేసవి తాపాన్ని తగ్గించుకోవడం చూస్తుంటే నీటి తొట్ల నిర్మాణం ఎన్ని సత్ఫలితాలు ఇస్తుందో ఇట్టే అర్థమవుతుందని పలువురు పేర్కొంటున్నారు.కూటమి ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం ప్రజలకు పశువులకు ఉపయోగపడేదిగా ఉంటుందని అంటున్నారు.వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటితోట్ల నిర్మాణాలను శరవేగంగా నిర్మించేందుకు కృషిచేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుకు పలువురు రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# కానిస్టేబుల్ లు బదిలీలు

కాట్రేనికోన ఏప్రిల్ 28 మనం న్యూస్ కాట్రేనికోన పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ముగ్గురు పి సి లు బదిలీ అయ్యారు. శేషుబాబు ముమ్మిడివరం, గణిత ఐ పోలవరం కనకరాజు ఐ పోలవరం బదిలీ అయినట్లు ఎస్సై తెలిపారు. ఇతర స్టేషన్ ల నుండి సుబ్బారావు ,శ్రీను రాజేశ్వరి, మౌలికలు స్టేషన్లో బాధ్యతలు స్వీకరించినట్లు ఎస్సై అవినాష్ వివరించారు

## శ్రీనివాస ఇంజనీరింగ్

## కళాశాలలో పోలిసెట్ ప్రవేశ పరీక్ష - ఉచిత బస్సు సౌకర్యం

కాట్రేనికోన ఏప్రిల్ 28 మనం న్యూస్ పాలిటెక్నిక్ కోర్సుల ప్రవేశానికి " పోలిసెట్ 2025 " శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏప్రిల్ 30 వ తేదీన ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా ఉచిత బస్సు సౌకర్యం అమలాపురం ఆర్ .టి. సి బస్సు స్టాండ్ నుండి ఉదయం 09 :00 గంటలకు మరియు 09 :30 గంటలకు కాలేజీ బస్సు సౌకర్యం కల్పించబడింది. ప్రవేశ పరీక్షా సమయం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరుకు నిర్వహించబడును. కావున విద్యార్థులు ఉచిత బస్సు సౌకర్యం ఉపయోగించుకోని పరీక్షా కేంద్రానికి ముందుగా చేరుకోవాలని ప్రిన్సిపాల్ డా ఎం. శ్రీనివాస కుమార్ ప్రకటనలో తెలిపారు.

# లక్ష్మి నరసింహా స్వామి సన్నిధి లో ప్రభుత్వ విప్ నాయకర్



సఖినేటిపల్లి ఏప్రిల్ 28 మనం న్యూస్ సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకొనియున్నారు. వారికి ఆలయ అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి , శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి , వేదాశిర్వచనం అందించారు. వీరికి ఆలయఅర్చక స్వాములు శ్రీ స్వామి వారి చిత్రపటం ప్రసాదాన్ని అందజేశారని ఆలయ ఆసిస్టెంట్ కమిషనర్ వి. సత్యనారాయణ తెలిపారు

మనం

మంగళవారం 29 - 04 - 2025

## విద్యార్థులకు లక్కిరెడ్డి హనిమిరెడ్డి అభినందన.

**ఉత్తమ ఫలితాలు సాధించిన ఎల్ పి ఎమ్ జెడ్ పి హై స్కూల్, వెల్వడం**



మైలవరం ఏప్రిల్ 28 మనం న్యూస్:లక్కిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్వడం భవన నిర్మాణ దాత లక్కిరెడ్డి హనిమిరెడ్డి ఇటీవల పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. చదువుకునే పిల్లలు క్రమశిక్షణ కలిగి శ్రద్ధాసక్తులతో చదువుకొని బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలని, చదువు మాత్రమే పేదరాకాన్ని దూరం చేయగలదని, దురలవాట్లకు బానిసలు కారాదని సూచించారు. పాఠశాల ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి బి మహేంద్ర ను నీవు భవిష్యత్తులో ఏమవుతావని అడగగా కలెక్టర్ అవుతా ననడంతో సంతోషించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి జ్ఞాన సుందరి, ఎం తిరుపతిరావు, డి శ్రీనివాసరావు, బి బాలాజీ, ఎం హమీదున్నీసా బేగం, జె కోటేశ్వరమ్మ, బి నాగమణి సిఆర్పి గోపాల్ విద్యార్థులు బి మహేంద్ర, ఎస్ అఖిల, పి దినేష్ , వి అలేఖ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## హానికర వ్యర్థాలు
## బూడిద గా మార్చే యూనిట్ ఏర్పాటు కు చర్యలు

**కలెక్టర్ మహేష్ కుమార్**



అమలాపురం ఏప్రిల్ 28: మనం ప్రతినిధి అమలాపురం పట్టణం నందు పర్యావరణానికి ఎటువంటి హాని విఘాతం కలుగకుండా గృహ వినియోగ హానికర వ్యర్థాలు శాస్త్రీయ యూనిట్ ద్వారా ప్రాసెస్ చేసి బూడిదిగా మార్చే యూనిట్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు మున్సిపల్ కమిషనర్ కాలుష్య నియంత్రణ మండలి జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించి హానికర వ్యర్థాలు ప్రాసెసింగ్ విధి విధానాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం అమలాపురం పట్టణ వ్యర్థాలను మరియు చుట్టుపక్కల గ్రామపంచాయతీల వ్యర్థాలను ప్రాసెసింగ్ చేసేందుకు కేంద్రీకృతంగా రోజువారీగా 10 మెట్రిక్ టన్నుల మిక్స్ వ్యర్థాలను ప్రాసెసింగ్ చేసే విధంగా క్లాస్ ప్రాసెసర్ సైంటిఫిక్ మేనేజ్మెంట్ గృహ హానికర వ్యర్థాలు ప్రాసెసింగ్ యూనిట్ ను త్వరలో నెలకొల్పనున్నట్లు వెల్లడించారు. ప్రాజెక్టు ఖరీదు ఫైండింగ్, ఆపరేషన్ మరియు నిర్వహణ, టెక్నాలజీ సెటప్, మౌళిక సదుపాయాలు కల్పన, రోజువారి యూనిట్ ప్రాసెసింగ్ సామర్థ్యం ఇత్యాది అంశాలపై సమీక్షించారు. ఈ యూనిట్ ను సిఎస్ఆర్ నిధులతో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో టెండర్లు పిలిచి యూనిట్ స్థాపనకు చర్యలు గైకొనడం జరుగుతుందన్నారు. పట్టణం మరియు చుట్టు ప్రక్కల పంచాయతీల మిక్స్ వేస్ట్ ప్రాసెసింగ్ సమాంతరంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారి శంకర్రావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్, పీ కే పీ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ కె వి వి ఆర్ రాజు, జిల్లా పంచాయతీ అధికారి శాంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల నమ్మకాన్ని నిలబెట్టాలి

**కలెక్టర్ మహేష్ కుమార్ 233 అర్జీలు స్వీకరణ**



అమలాపురం ఏప్రిల్ 28: మనం ప్రతినిధి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి ఎంతో నమ్మకంతో వచ్చే అర్జీదారుల సమస్యలను తమ సొంత సమస్యలుగా భావించి పరిష్కరిస్తూ వారి నమ్మకాన్ని నిలబె ట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, డిఆర్ఓ రాజకుమారి, డ్వామా, డిఆర్డిఏ పి డీలు, ఎస్ మధుసూదన్ జయచంద్ర గాంధీ, ఎస్ డి సి కృష్ణమూర్తిలు సుమారు గా 233 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ అర్జీలకు నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పరిష్కారాలను చూపాలని ఏ ఒక్క అర్జీని సరైన కారణాలు చూపకుండా పరిష్కరించినట్లు ఎండా ర్స్మెంట్ చేయరాదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో అర్జీ దారుల సమక్షంలో విచారిస్తూ ఆమోదయోగ్యంగా సంతృప్తే కొలమానంగా పరిష్కరించాలన్నారు. ఉన్నతాధికారులు సిఫార్సు చేసిన అర్జీలను నాణ్యతతో పరిష్కరిం చాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్య వహిస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్య క్రమంలో ద్వారా ప్రభుత్వ లక్ష్యాలనునెరవేర్చేందుకు అధికారులు కృషి సల్పాలన్నారు. ఒకే అంశంపై అర్జీలు పునరావృతం కాకుండా గడువు దాటిన అర్జీలు లేకుండా అధికారులు జాగ్రత్తలు వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మీకోసం .ఏపీ .జీ ఓ వి. ఇన్ . వెబ్సైట్లో అర్జీదారులు తమ సమస్యలను నమోదు చేసుకుని వచ్చునని నమోదైన అర్జీల పరిష్కార స్థితి గతులను తెలుసు కోవాలనుకున్నప్పుడు 1100 టోల్ ఫ్రీ నెంబర్కు కాల్ చేసి తెలుసుకొని వచ్చునన్నారు. అర్జీలను మొక్కుబడిగా కాకుండా పూర్తి నాణ్యత ప్రమాణాలతో అర్జీదారుల సం తృప్తే ధ్యేయంగా ప్రతి అధికారి పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేదాంతం లక్ష్మీనరసింహచార్యులు
## మృతికి సామినేని ఉదయభాను ప్రగాఢ సంతాపం

**కుటుంబ సభ్యులను పరామర్శించిన సామినేని ఉదయభాను**



జగ్గయ్యపేట ఏప్రిల్ 28 మనం న్యూస్ ఇటీవల మృతి చెందిన జగ్గయ్యపేట మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం వేదాద్రి దేవస్థానం పూర్వ ప్రధాన అర్చకులు వేదాంతం లక్ష్మీనరసింహాచార్యులు కుటుంబ సభ్యులను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను పరామర్శించారు. సోమవారం సాయంత్రం సామినేని ఉదయభాను వారి సతీమణి సామినేని విమల భాను లు పట్టణంలోని డాలర్స్ కాలనీలోని వే దాంతం లక్ష్మీనరసింహాచార్యులు ఇంటికి వెళ్లి వా రీ చిత్రపటం వద్ద పూలమాలలు వేసిసామినేని ఉదయభాను ,విమలాభానులు నివాళులర్పించారు. వారి కుమారులు వేదాద్రి దేవస్థానం ప్రధాన అర్చకులలో ఒకరైన వేదాంతం శ్రీధరాచార్యులు, వేదాంతం చక్రధరాచార్యులు, వేదాంత మురళీధర్లను సామినేని ఉదయభాను పరామర్శించి లక్ష్మీనరసింహాచార్యులు మృతి పట్ల తమ ప్రవగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారితో తనకి ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు.

# పర్యాటకులపై దాడి అమానుషం

**కొవ్వొత్తుల ర్యాలీ**

**ఎన్ జి జి ఒ నేతలు డిఎస్ఎన్ .రెడ్డి పి. రమేష్**




విజయవాడ ఏప్రిల్ 28 (మనం ప్రతినిధి)జమ్మూకాశ్మీర్ పహల్గాం ఉగ్రవాద దాడిని ప్రతిఒక్కరూ ముక్త కంఠంతో ఖండించాలని, అమాయకులైన పర్యాటకులపై దాడిచేసి ప్రాణాలు తీయడం అమానుషమని ఎపి ఎన్ జి ఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి. సత్యనారాయణ రెడ్డి కార్యదర్శి పి. రమేష్ లు అన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల్లో రాష్ట్రానికి చెందిన నెల్లూరు జిల్లా కావలి వాసి మధుసూదనరావు కుటుంబ సభ్యులు దాడిలో అసువులు బాసిన ఇతర భారతీయుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసేందుకు, ముష్కరుల దాడిని ఖండిస్తూ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం విజయవాడ లెనిన్ సెంటర్ వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల హృదయాలను ఉగ్రదాడి తీవ్రంగా కలచివేసిందని. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారతీయ ప్రజల ఐక్యతను దెబ్బతీసేందుకు చేసిన ఇలాంటి దాడులను ప్రతిఒక్కరూ ఖండించాల్సిన అవసరముందన్నారు. ఉగ్ర దాడిలో అసువులు బాసిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. దుశ్చర్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. బాధిత కుటుంబ సభ్యులు అనుభవిస్తున్న మానసిక క్షోభ మాటల్లో చెప్పలేనిదని, ఈ కష్టకాలంలో వారికి ప్రతిఒక్కరూ తోడుగా నిలిచి మనోధైర్యాన్ని ఇవ్వాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఏపీ ఎన్జీవో జిల్లా కార్యదర్శి పి. రమేష్ మాట్లాడుతూ కాశ్మీర్లోని పహల్గాం ఉగ్రదాడి సంఘటన అమానవీయ చర్యని, ముష్కరులు దాడికి తెగబడిన తీరును రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉగ్రవాదులను, వారిని ప్రోత్సహిస్తున్నవారిపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలకు పాల్పడకుండా కఠినంగా వ్యవహిరంచాలన్నారు. దేశ రక్షణ, భద్రత కోసం రేయింబవళ్లు సరిహద్దుల్లో పహారా కాస్తూ ముష్కరులకు సవాళ్లు విసిరిన వీర జవాన్ల తీరును అభినందించాల్సిన అవసరముందన్నారు. నగర శాఖ అధ్యక్షుడు సివిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణానికి నెలవైన కాశ్మీర్ లోయలో పర్యాటకులపై దాడికి తెగబడి అమాయకుల ప్రాణాలను బలిగొన్న ముష్కరుల రాక్షసత్వం ప్రతిఒక్క భారతీయున్ని కలచివేస్తోందని, ముష్కరులు దాడిలో అసువులు బాసిన వారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

### ఇల్లు కాలిపోయిన కుటుంబానికి సహాయం చేసిన కూటమి నాయకులు



వేలేరుపాడు.ఎప్రిల్ 28(మనం న్యూస్)మద్దిగట్ల గ్రామంలో మూడు రోజుల క్రితం అగ్ని ప్రమాదంలో కంగాల సత్తిబాబు అనే వ్యక్తికి సంబంధించిన ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. మండలంలోని జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ ఆధ్వర్యంలో ఈరోజు కంగాల సత్తిబాబు కుటుంబానికి కూటమి నాయకుల సారధ్యంలో నిత్యవసర వస్తువులైనటువంటివి 25 కేజీల బియ్యం, వారం రోజుల సరిపడ కూరగాయలు వంట సామాగ్రి (పాత్రలు)అందించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆదినారాయణ మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోవడం బాధాకరమైన విషయం కుటుంబం మొత్తం నిరాశ్రయులైనారు. అదృష్టం కొద్ది ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారి దృష్టికి తీసుకెళ్లి వీరికి న్యాయం జరిగేలా చేస్తామని అన్నారు. అదేవిధంగా స్థానిక రెవిన్యూ సిబ్బందితో ఫోన్లో మాట్లాడి వీరికి అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రావలసినటువంటి నిత్యవసరాలు బియ్యం అందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ప్రధాన కార్యదర్శి పోట్ల మోహన్ దొర, వీర మహిళ పోడియం తులసి, లోకేష్ టీం యువసేన బుడిపిటి సురేష్, యల్ల శంకరం, నయిూమ్, బిజెపి ప్రధాన కార్యదర్శి సారే బాబ్జి, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు ములకలపల్లి నరసింహారావు ,జనసేన సోషల్ మీడియా ఇంచార్జ్ క్రాంతి కుమారు, మంచర్ల సమ్మయ్య, సోందే పవన్ కళ్యాణ్, సొందే రవి, మడకం, ముత్యాలు, సోడేమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా ముస్లిం మైనార్టీ
## సెల్ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి కి ఆత్మీయ సత్కారం

**అభినందనలు తెలిపిన నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**




జగ్గయ్యపేట ఏప్రిల్ 28 మనం న్యూస్జగ్గయ్యపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఇటీవల నూతనంగా నియమితులైన జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి మొట్టమొదటిసారిగా జగ్గయ్యపేట నియోజకవర్గకార్యాలయానికి వచ్చిన సందర్భంగా నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావువారికి సన్మానించి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ముస్లిం లకు సముచిత స్థానం కల్పించిన ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని, ఆనాడు అధికారంలో ఉన్న నేడు ప్రతిపక్షంలో ఉన్న ముస్లింలకి పదవులు విషయంలో సమాన హక్కులు కల్పించడంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుందని, అలాగే ఆరోజు అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ముస్లింస్ కి హజ్ యాత్రకి ఆర్థిక సహాయం అందించడమే కాకుండా ప్రయాణాన్ని సులభతరం చేసి గొప్ప కార్యక్రమాలు అమలు చేశారని అన్నారు. కావున ముస్లింలందరూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున మీరంతా ఏకమై కలిసి పనిచేయాలని, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, జిల్లా కార్యదర్శి రూప్లా నాయక్, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రంగు హుస్సేన్, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు బైరబోయిన బాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫిజ్ జున్నీసా- ఫిరోజ్ ఖాన్, న్యాయవాది శివరాత్రి పృథ్వీరాజ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పట్టణ వాలంటీర్ విభాగ అధ్యక్షులు ఇమ్రాన్ పాషా, పట్టణ సోషల్ మీడియా అధ్యక్షులు బుజ్జి సైదాలి , ఆర్టీసీ రిటైర్ షేక్ ఖాదర్ బాబు, షేక్ ఖాదర్, హుస్సేన్ షరీఫ్, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్న, పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, కార్మిక విభాగ అధ్యక్షులు గంగోలు వినోద్, ప్రచార విభాగ అధ్యక్షులు గోగుల వెంకయ్య, బండి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వేస్ట్ మేనేజ్ మెంట్ కు మున్సిపల్ శాఖ అధిక ప్రాధాన్యత

**బహిరంగ ప్రదేశాల్లో చెత్త పడవేసే అలవాటు వదిలివేయాలి**

**నాలుగు థీమ్ లుగా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టనున్నాము.**

**సీఎం ఆదేశాలతో రాష్ట్రంలో ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం**

**పొంగూరు నారాయణ, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు**





విజయవాడ ఏప్రిల్ 28 మనం బ్యూరో వేస్ట్ మేనేజ్ మెంట్ కు పంచాయితీ, పురపాలక సంఘాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పొంగూరు నారాయణ అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్,బిహేవియరల్ చేంజ్ పై సోమవారం ఒక రోజు వర్క్ షాప్ విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు హోటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ నకు హాజరైన మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రతిరోజూ 6500 టన్నుల సాలిడ్ వేస్ట్ వస్తుందన్నారు. గత ప్రభుత్వం 80లక్షల టన్నుల చెత్తను వదిలివెళ్లిందని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ ఏడాది అక్టోబర్ 2 లోపు చెత్తనంతా తొలగించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నామన్నారు. మున్సిపాలిటీల్లో సాలిడ్ వేస్ట్,లిక్విడ్ వేస్ట్ తొలగించడం ఎంతో సవాల్ తో కూడుకున్నదని, అయితే ఇతర రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలు చెత్తను తొలగించడానికి తీసుకుంటున్న ఉత్తమ నిర్ణయాలను క్రోడీకరించి మన రాష్ట్రంలో అమలు చేస్తున్నామన్నారు. ఏరోజుకారోజు ఈ చెత్తనంతా తొలగించాలన్న దృక్పదంతో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. నాలుగు థీమ్ లు గా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని, వాటిని క్రమబద్ధంగా అమలు చేసి దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేస్తామని మంత్రి నారాయణ అన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించే చర్యలను ఏ మేరకు సమర్థవంతంగా అమలు చేశామన్నది అన్నింటికన్నా ముఖ్యమైనదిగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండ అవగాహన కలిగిఉండాలన్నారు. అలాగే చెత్త పట్ల ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించడం, రీసైక్లింగ్ పై చైతన్యం కలిగించే అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టనున్నామని తెలిపారు. వాటిల్లో భాగంగానే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నారని, దీంతో ప్రజల్లో చెత్త నిర్వహణపై అవగాహన పెరిగిందన్నారు. ప్రజలకు అవగాహన ఎలా కల్పించాలి? ఎలాంటి ప్రచారం నిర్వహించాలి అనే దానిపై రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛత యొక్క ప్రాధాన్యత తెలిసేలా రాష్ట్ర ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడి పట్టాభి మాట్లాడుతూ వేస్ట్ మేనేజ్ మెంట్ లో మన రాష్ట్రం అగ్రగామిగా నిలవాలంటే రాష్ట్రం లో ఉన్న ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఇక్కడకి వచ్చిన స్టేక్ హోల్డర్స్ అంతా ఎంతో అనుభవజ్ఞులని వారి సలహాలు, సూచనలు స్వీకరించి స్వచ్ఛత విషయంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి ప్రణాళికలు రూపొందిస్తామని పట్టాభి రామ్ అన్నారు. అలాగే గత నెల యూరోప్ పర్యటన సందర్భంగా 8 కంట్రీస్ లో ముఖ్యంగా గమనించింది, వారి జీవన శైలిలో స్వచ్ఛతపై ప్రజల్లో ఉన్న అవగాహన అమోఘమన్నారు. అక్కడి ప్రజలు సైతం ప్లాస్టిక్ బిన్ లో ప్లాస్టిక్, పేపర్ బిన్ లో పేపర్ ఇలా వాటికి కేటాయించి బిన్లలో వాటినే వేస్తున్నారని తెలిపారు. అలాగే మన రాష్ట్రంలో కూడా రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయకుండా ఎవరికి వారు స్వీయ నియంత్రణ పాటించాలని కోరారు. మనం తీసుకునే ప్రక్రియ ఏదైనా టార్గెటెడ్ గా ఉంటే ఫలితాలు కూడా త్వరగా వస్తాయని అందులో విద్యార్థులు,మహిళలు, ఉద్యోగులు వారికి తగిన కంటెంట్ ప్రణాళిక బద్ధంగా తయారు చేసి ఇస్తే ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశం ఉందని తెలిపారు. మహిళలకు మరింత చేయుతనిస్తూ వారికి అవగాహన కల్పిస్తే ఉత్తమ ఫలితాలు సాధించగలమన్నారు. విదేశాల్లో పిల్లలకి చిన్నప్పటి నుంచే ఎడ్యుకేషన్ లో స్వచ్ఛత పైన పాఠ్యాంశాలు ఉన్నాయని అలాగే రాష్ట్రం లో కూడా మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ గారు అలాగే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు కూడా చిన్నారుల పాఠ్య పుస్తకాలలో స్వచ్ఛత గురించి పొందు పరచినట్లయితే విద్యార్థులకు చిన్నతనం నుండే స్వచ్ఛతపై బాధ్యత పెరుగుతుందని పట్టాభి రామ్ అన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ ఐఏఎస్ మాట్లాడుతూ విదేశాల్లో స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇస్తారన్నారు. మన దేశంలో కూడా శాశ్వతంగా స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వడంలో ప్రజలు తమ కల్చర్ లో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఇందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో మన రాష్ట్రం గతేడాది 6 స్థానం లో ఉందని, ఈ ఏడాది మన రాష్ట్రం ర్యాంక్ మరింత మెరుగుపరుచుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ ను డ్రైయిన్లలో వేయరాదని, అలా చేయడం వల్ల ఎన్నో ఇబ్బందులు వస్తున్నాయన్నారు. అనంతరం మంత్రి నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి డైరక్టర్ సంపత్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ పి. అనిల్ కుమార్ లు ఐఈసీ పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎన్జీవో సంస్థలు, స్టేక్ హోల్డర్స్, ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్స్, పంచాయితీ, మున్సిపల్ శాఖాధికారులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంలో స్పష్టతకు ప్రాధాన్యతనివ్వండి..

**పునరావృతం కాకుండా అర్జీలకు పరిష్కారం చూపండి..**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**









విజయవాడ ఎప్పుడు 28 మనం బ్యూరో స్పష్టమైన సమాచారంతో పునరావృతం కాకుండా అర్జీదారుడు సంతృప్తి చేందేలా అర్జీలను పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలకు సంబంధించి క్రింది స్థాయి అధికారులు సిబ్బంది నుండి స్పష్టమైన సమాచారం తీసుకుని అర్జీలు పునరావృతం కాకుండా సమస్యలను పరిష్కరించి అర్జిదారులను సంతృప్తి పరచడమే లక్ష్యంగా అధికారులు పని చేసి ప్రభుత్వ లక్ష్యం నేరవేర్చాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమం పై ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారన్నారు. సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం లభిస్తుందనే ఆశతో ప్రజలు ఎండ వేడిమిని సైతం లెక్కచేయక సుదీర ప్రాంతాల నుండి తరలి వచ్చి సమస్యలపై ఆర్జీలను సమర్పిస్తున్నారన్నారు. వారి ఆశలను నేరవేర్చి సమస్యలకు పరిష్కారం చూపడంలో జవాబుదారితనంతో అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 29, పోలీస్ శాఖకు 21, పురపాలక పట్టణాభివృద్ధి శాఖకు 8, పంచాయతీరాజ్ 7, సర్వే 6, డిఆర్డిఏ 6, వైద్య 6, జలవనరులు 5, విద్య 4, స్కిల్ డవలంప్మెంట్ 4, కోఆపరేటివ్ 3, మెయిన్స్ 3, ఉపాధి కల్పన 2, విద్యుత్ 2, విభిన్న ప్రతిభావంతులు 2, వ్యవసాయం 2, ఆర్డబ్యుఎస్, బిసి వెల్ఫేర్, పౌరసరఫరాలు, మార్కెటింగ్, రిజిస్టేషన్, రైల్వే, లీగల్ సర్వీస్, సమగ్ర శిక్ష, అటవీ , రవాణ, ట్రైబల్ వెల్ఫేర్, బ్యాంకుకు సంబంధించిన ఒక్కొక్క అర్జీతో కలిపి మొత్తం 122 అర్జీలను స్వీకరించడం జరిగిందని ఇందులో 32 అర్జీలను స్వయంగాను 90 అర్జీలను అన్లైన్ ద్వారా స్వకరించిన్నట్లు కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. అర్జీల స్వీకరణలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీఆర్డీఏ పీడీ ఏఎన్వి నాంచారరావు గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.